## ఉత్తర నక్షత్రము

ఉత్తర నక్షత్రము మొదటి పాదము సింహ రాశి యందును మరియు 2, 3, 4 పాదములు కన్య రాశి యందును కలవు.

సింహ రాశి

మొదటి పాదము 26. 40 నుంచి 30. 00 - టే

కన్య రాశి

రెండవ పాదము 0. 00 నుంచి 3. 20 - టో

మూడవ పాదము 3. 20 నుంచి 6. 40 - పా

నాలుగవ పాదము 6. 40 నుంచి 10. 00 పి

1. జనన సమయమున దశాధిపతి : రవి దశ 6 సంవత్సరములు
2. నక్షత్ర రాష్యాధిపతి : మొదటి పాదమునకు రవి, 2,3,4 పాదములకు బుధుడు
3. నక్షత్ర గణము : మనుష్య గణము
4. నాడి : ఆది నాడి
5. యోని : గోవు
6. రజ్జు: ఉదర
7. నక్షత్రము: అపసవ్య
8. జాతి : స్త్రీ
9. ప్రవృత్తి : రాజస
10. స్థితివాత
11. జప సంఖ్య : 6, 000
12. నవధాన్యాలు: గోధుమలు
13. ముఖము: ఊర్ధ్వ
14. ఇష్ట దేవత: ఈశ్వర
15. అదృష్ట నక్షత్రము: రోహిణి
16. వ్యతిరేక నక్షత్రము: రేవతి
17. వేద నక్షత్రము: జ్యేష్ట, పూర్వాభాద్ర
18. వృక్షము: జువ్వి
19. పక్షి : వడ్రంగి

sakalapoojalu

20. అదృష్ట దిశ: 1వ పాదమునకు తూర్పు, 2,3,4 పాదములకు దక్షిణ

21. అదృష్ట వారము: 1వ పాదమునకు మంగళవారము, 2,3,4 పాదములకు శుక్రవారము

22. అదృష్ట రంగు: 1వ పాదమునకు ఎరుపు, 2,3,4 పాదములకు తెలుపు

23. ఉంగరపు రాయి : 1వ పాదమునకు కెంపు, 2,3,4 పాదములకు వజ్రము

24. వర్ణం : క్షత్రియ

25. అనుకూల నక్షత్రములు:1వ పాదమునకు కృత్తిక, ఆరుద్ర, ఉత్తరాషాడ, శ్రవణం, 2,3,4 పాదములకు మఖ, పుబ్బ, స్వాతి, శతభిష

26. ప్రతికూల నక్షత్రములు: అశ్విని, భరణి, మఖ, పుబ్బ, విశాఖ, మూల, పూర్వాషాడ, రేవతి మిగిలినవి సామాన్యము

27. దరించ వలసిన దైవాంశ రుద్రాక్ష: ఏకముఖి

## ఉత్తర నక్షత్రము వివిధ పాదములందు జన్మించిన దోషములు, స్వభావములు

మొదటి పాదమునందు పురుష లేదా స్త్రీ శిశువు జనమైన తల్లి తండ్రులకు దోషము, 2, 3 పాదములలో జన్మించిన వారికి సామాన్య శాంతి, 4వ పాదములో ఏ శిశువు జన్మించిన సోదరులకు దోషము. ఉత్తర నక్షత్రము నందు జన్మించిన వారు వినయ విధేయతలు కలిగి యుందురు, అధికార వర్గా మునండు పలుకుబడి కలిగిన వారై ధనమును సంపాదింతురు, వీరికి మనోబలము అధికము, వృత్తి యందు అదృష్ట వంతులు, అధికారము సద్వినియోగము చెసుకొనెదరు , ప్రమాద కాలమును తప్పించుకోగల నేర్పుగలవారు, పట్టు దల గలవారు, ఉద్రేకము, విపరీత ఆశయము గలవారు, చాలామందికి వివాహము వలన ధన ప్రాప్తి లేదా భాగస్వామ్యుల నుండి గాని ధనము సంపాదింతురు , సాహిత్యమునందు ప్రీతిగలవారై రహస్య పరిశోదకులుగా రాణింతురు , స్త్రీలు అయినచో పితృ ప్రేమ అధికము, సూక్ష్మ బుద్ధి గలవారై విద్యావేత్తలు అగుదురు, ఇతరులకు సలహాలు ఇచ్చుటకు ఆత్రుత పాడెదరు , వివాహ మూలక చిక్కులు ఉండును, వీరు ఆత్మా సంభంద విషయాభిలాషులు, మరియు అల్ప వ్యయము గావించు మేధావులు. ఈ నక్షత్రమున జన్మించిన వారు తండ్రి వలన ప్రయోజనము పొందుతారు. సహోద్ర వర్గము బలముగా ఉంటారు. నైతిక బాధ్యతలు అధికము. వివాహము సకాలములో ఔతుంది, ఉద్యోగము లెక వ్యాపారము ఉంటాయి. అదృష్టానికి దగ్గరగా జీవితము సాగుతుంది. స్థాయికి మించిన వ్యాపార వ్యవహారాలు కలసి వస్తాయి. స్థిరాస్థులు ధనము అధికముగా గుప్తముగా ఉంటాయి. తనకు అంతగా పరిచయము లేని రఘ్గములో ఉన్నత స్థితి సాధిస్తారు పరోపకారము చాలా తక్కువ. చౌకగా ఆస్తులు కొనుగోలు చేస్తారు సంపాదనలో బమ్ము త్యానికిపాపభీతికి

చోటు ఉండదు. ధనము విషయములో వీరు ఉదారులని భావిస్తారు కాని వీరు అనవసరముగా ఖర్చు పెట్టరు. ఖర్చు పెట్టిన దానికి వంద రెట్లు ఫలితము ఉంటేనే ఖర్చు చేస్తారు ఇతరులను అవమానించి ఆనందిస్తారు. సంతానము వలన చిక్కులు ఎదుర్కొంటారు. తేనెటీగ లాగా కూడబెడతారు. సంఘవ్యతిరేక, చట్ట వ్యతిరేక పనులకు భయపడరు. లోలోపల పిరికి వారుగా ఉంటారు. భార్య ఆధిపత్యము అధికము. మంచి ఆశయాలతో ముందుకు వచ్చినా వీరిని ప్రపమ్చము సరిగా అర్ధము చేసుకోదు. రాజకీయ రంగాలు, వ్యాపార రంగాలు కలసి వస్తాయి జీవితము మీద ఉన్న భయము వీరిని అడ్డదారులలోకి వెళ్ళేలా చేస్తుంది రాహు, గురు దశలు విరికి యోగిస్తాయి. వివాహ విషయమున వదూవరులకు ఉత్తర ఏక నక్షత్రమైనను దోషము, ఈ నక్షత్రమునకు అంగారక దోషము లేదు, వధూవరులు ఎకనాడియైనను వివాహము చేయ వచ్చును, ఉత్తర నక్షత్రము నందు జన్మించిన స్త్రీకి జ్యేష్ట, పూర్వాభాద్ర లందు జన్మించిన పురుషునితో వివాహము పనికి రాదు.

Sakalapoojalu